హరితహారం ముమ్మరం

- ప్రతి ఇంటికీ ఆరు మొక్కల పంపిణీ
- మండలంలో 40 వేలు, మున్సిపాలిటీలో 35 వేల లక్ష్యం



ఇన్ముల్‌నర్వలోని నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

కొత్తూరు: కనుమరుగవుతున్న వృక్ష సంపదను పెంచి రాష్ట్రంలో పచ్చదనాన్ని విస్తరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం 9వ విడత కార్యక్రమం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎనిమిది విడతల్లో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాలను అధికారులు విజయవంతం చేశారు. దీంతో గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో చెట్లు పెరిగి పచ్చదనంతో కనువిందు చేస్తుంది. ప్రస్తుతం వర్షాలు జోరుగా కురుస్తుండంతో 9వ విడత హరితహారం కార్యక్రమానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రతి ఇంటికి ఆరు మొక్కల పంపిణీ

మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో సుమారు లక్ష మొక్కలు పెంచారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ప్రజల డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చారు. నర్సరీల్లో ఉసిరి, జామ, నిమ్మ, చింత, కానుగు, దానిమ్మతో పాటు పలు రకాల పూల మొక్కలు నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయి. రోడ్లు, పొలాల గట్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. అంతేకాకుండా ఈసారి ప్రతి ఇంటికి 6 మొక్కలను సైతం పంపిణీ చేయనున్నారు.

మండలంలో 40 వేలు టార్గెట్

9వ విడత హరితహారంలో భాగంగా కొత్తూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలో 40 వేల మొక్కలు, కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో 35 వేల మొక్కలు నాటేలా అధికారులు ఇప్పటికే కార్యాచరణ రూపొందించారు. మున్సిపాలిటీలోని ధరణి, గుడ్‌విల్ వెంచర్లతో పాటు పలుచోట్ల ఉన్న నర్సరీల్లో మొక్కలు పంపిణీకి తయారుగా ఉన్నాయి.

డిమాండ్‌కు తగ్గట్టుగా..



గతంలో మాదిరిగా కాకుండా ప్రజల డిమాండ్‌కు తగ్గట్లుగా జామ, దానిమ్మ, నిమ్మతో పాటు పలు రకాల పండ్లు, పూల మొక్కలను నర్సరీల్లో పెంచడం జరిగింది. ఆయా గ్రామాల్లో ప్రజలు కోరిన విధంగా మొక్కలను పంపిణీ చేస్తాం. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యం అవసరం.

– శరత్‌చంద్రబాబు, ఎంపీడీఓ, కొత్తూరు

క్లుప్తంగా

నూతన నియామకం



నియామక పత్రం అందజేస్తున్న నర్సింహులు

షాబాద్: తెలంగాణ ప్రజా చైతన్య సమితి చేవెళ్ల నియోజకవర్గం కార్యదర్శిగా ఎర్ర నర్సింహులును నియమించి నియామక పత్రం అందజేసినట్లు ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా రుణమాఫీపై స్పష్టత ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీపతి, మండల అధ్యక్షుడు పరమేష్ నాయకులు మహేందర్, సత్యం, ప్రవీణ్, శ్రీనివాస్, మహిపాల్, మహేందర్, వెంకటయ్య, రవి తదితరులున్నారు.

విద్యతోనే భవిష్యత్తు

ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి



నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ

శంకర్‌పల్లి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా శంకర్‌పల్లి ఆదర్శపాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 400మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాణయ్య తదితరులు

మొయినాబాద్: మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరిగిన ఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఘటన జరిగి సుమారు మూడు నెలలు కావస్తున్నా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడం, హత్యాచారం, హత్యకు పాల్పడిన దుండగులను శిక్షించకపోవడం సిగ్గుచేటన్నారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీలు గణేష్‌గౌడ్, మాధవ రెడ్డి, నాయకులు కేబుల్‌రాజు, ఓంరెడ్డి, రాజేష్‌గౌడ్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంతోనే ఆర్థికాభివృద్ధి

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి



పరీక్షలు చేస్తున్న వైద్యులు

మొయినాబాద్‌రూరల్: ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలు అభివృద్ధిలో పయనిస్తాయని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాగ్, శైలేష్ బాబు రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యంతోనే అన్ని రంగాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సూచించారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి , ఎంపీటీసీ ప్రభావతిగణేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహ్మారెడ్డి, పద్మారావు, మాజీ ఉపసర్పంచ్ రామిరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



పాఠశాల నూతన భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం కొందుర్గు మండల బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. సర్వమత సమ్మేళనంతో ముందుకు సాగుతుందని చెప్పారు. అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని వివరించారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో సాయితేజ, మణికంఠ, వెంకటేష్, మహేష్, వరుణ్, మణికాంత్, భరత్, రవి, ప్రశాంత్, బాబు, నవీన్, రాజు, నందు, మల్లేష్, శ్రీశైలం, శ్రీను, రఘుపతి ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈటగణేష్, ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, రవియాదవ్ శంకర్, అంచరాజు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

కొందుర్గు: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే సర్కారు లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం కొందుర్గు మండలం పుల్చుమామిడిలో రూ. 3.30 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల భవనం ప్రారంభించారు. అలాగే, రూ. 2.30 కోట్లతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్తూర్బా పాఠశాలల్లో పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. నాణ్యమై భోజనం, ఉచిత పుస్తకాలు, నోటుపుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. కేజీ టూ పీజీ విద్య అందించడంలో భాగమే కస్తూర్బా, గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గణేష్, డీఈఓ సుశిందర్‌రావు, డీసీడీఓ సుజాత, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శరీఫా బేగమ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై నిర్లక్ష్యం తగదు

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్



డప్పు ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

మొయినాబాద్‌రూరల్: పంచాయతీ కార్మికుల సమ్మె ప్రభుత్వానికి పట్టదాని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం జీపీ కార్మికుల సమ్మె 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులతో డప్పు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పట్ల సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనాని ప్రశ్నించారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కార్మికులు ఏపనికైనా సిద్ధంగా ఉంటారని అలాంటి వారిని గుర్తించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ అజీజ్‌నగర్ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, లక్ష్మి, కృష్ణ, సుధాకర్, యాదమ్మ, కవిత, లక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించే వరకు పోరాటం



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఫోరం నాయకులు

చేవెళ్ల: ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమించిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి అంజనేయులు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఈనెల 30న నిర్వహించే నియోజకవర్గ ఉద్యమకారుల సభ వాల్‌పోస్టర్‌ను పార్లమెంట్ నియోజకవర్గం ఉద్యమకారుల ఫోరం ఇన్‌చార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి, ఉద్యమకారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కవి, గాయకుడు సాయిచంద్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేవెళ్లలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమ సమయంలో జర్నలిస్టు పాత్ర కీలకమని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, మధుసూదన్‌రెడ్డి, మాణిక్యం, రాములు, ఎండీ మక్బుల్, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం



శిథిల భవనాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొందుర్గు: విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అంటూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం మండలంలోని రామచంద్రాపూర్‌లో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ భవనం ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాల పక్కనే ఓ భవనం కూలి ఏళ్లు గడుస్తున్నా శిథిలాలను తీయలేని దుస్థితిలో సర్కారు నడుస్తుందన్నారు. కార్యక్రమంలో పులుసుమామిడి ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు నజీర్, గౌజియాబీ, ఈశ్వరయ్య, బురాన్, మహబూబ్‌అలీ, హమీద్, సద్దాం, ఇమ్రాన్ పాల్గొన్నారు.

బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే చేయాలి

ఆర్డీఓ సాయిరాం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

చేవెళ్ల: బూత్‌లెవల్ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ఓటరు జాబితాపై సర్వే చేయాలని ఆర్డీఓ సాయిరాం అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాను పక్కాగా ఉండేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్లను సరిచేస్తూ డిలీట్ అయినా ఓటర్లను మళ్లీ బూత్ లెవల్ అధికారి ద్వారా విచారణ చేయిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఓటు నమోదుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల కోసం ఫామ్ 8 ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలు నవాబుపేట, మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాలకు చెందిన తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్‌ఏలు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

కొండా వెంకటరంగారెడ్డి సేవలు చిరస్మరణీయం

చేవెళ్ల: నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దివంగత కొండా వెంకటరంగారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగానే జిల్లాకు రంగారెడ్డి అని పేరు పెట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో కొండా రామ్‌దేవ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాశ్, శ్రీరామ్‌నగర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, బీమేందర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకటర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

ఇవేం రోడ్లు!



రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

మొయినాబాద్: మండలంలోని గ్రామాల రోడ్లు గుంతలమయంగా మారాయని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు శాపురం శ్రీకాంత్ ఆరోపించారు. సోమవారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోడ్లపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై మోకాళ్లలోతు గుంతలు పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అజయ్, శ్రీకాంత్, మధు, వినయ్, కార్యకర్తలు ఉన్నారు.

యువతకు ఆదర్శం మంత్రి కేటీఆర్

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

శంకర్‌పల్లి: యువతకు మంత్రి కేటీఆర్ ఆదర్శమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు. సోమవారం శంకర్‌పల్లిలోని బద్దం కృష్ణారెడ్డి కన్వన్షన్ హాల్‌లో కేఎస్ రత్నం ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి ప్రతి ఒక్కరికి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహా, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బయన్న, ఐలయ్య, సామయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నోటు పుస్తకాలు అందజేస్తున్న రవినాయక్

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే విద్యతో పాటు విజ్ఞానం పెంపొందించుకుంటారని హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మూడె రవినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అమ్డాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ ట్రస్ట్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో ట్రస్ట్ పని చేస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కృషి చేస్తున్నామని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, సంగీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు శోభ



శ్మశానవాటిక పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మొయినాబాద్‌రూరల్: సీఎం కేసీఆర్ అన్ని గ్రామాల్లో శ్మశానవాటికల ఏర్పాటుకు కృషి చేశారని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు దారెడ్డి శోభ అన్నారు. మండలంలోని కేతిరెడ్డిపల్లి అనుబంధ గ్రామమైన చాకలిగూడలో శ్మశానవాటికకు సర్వే నంబర్ 181లో రెవెన్యూ అధికారులు స్థలాన్ని గుర్తించి కేటాయించారు. సోమవారం శోభ, గ్రామస్తులతో శ్మశాన వాటిక పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేతిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని చాకలిగూడలో శ్మశానవాటికను ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్దయ్య, చాకలిగూడ గ్రామస్తులు దర్శన్, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్



సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కందివనంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బసప్ప, బీసీ సెల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగిసాయిలు ఆధ్వర్యంలో ఎస్సీసెల్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమం పథకాలను అమలు చేసిందన్నారు. దేశాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింలు, ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శిగా మల్లేష్, కోశాధికారిగా నర్సింలును ఎన్నుకున్నారు. ఎస్సీసెల్ అధ్యక్షుడిగా హన్మంతు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్, ఉపాధ్యక్షుడిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శిగా జగన్, కోశాధికారిగా మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజు, ఎస్సీసెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు గణేష్, మహేందర్, శ్రీకాంత్, చంద్రయ్య, ప్రవీణ్, రాములు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల



బస్‌పాసులు అందజేస్తున్న విశాల

కేశంపేట: దివ్యాంగులు ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్ పర్సన్ విశాల అన్నారు. ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం మండలంలోని పాపిరెడ్డిగూడలో సోమవారం దివ్యాంగుల సమక్షంలో విశాల కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నర్సింలు, ఫకీరయ్యగౌడ్, లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, జనార్దన్‌గౌడ్, శ్రీను, జహంగీర్, భీమయ్య, రాజు, బాలరాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సమష్టి కృషి



ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీని కలిసిన గౌరీసతీష్, తదితరులు

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్ పేర్కొన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్‌ను చేవెళ్ల నియోజకవర్గ నాయకులు షాబాద్ దర్శన్, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మన్సూర్ ఆలీ ఖాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందరు సమష్టిగా కృషి చేస్తే గెలుపు ఖాయమని పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీ బలంగా ఉందని వివరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

అలీఖాన్‌కు సన్మానం



మన్సూర్‌అలీఖాన్‌ను సన్మానిస్తున్న శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్‌పార్టీ జిల్లాస్థాయి సమావేశం డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్ అలీఖాన్‌ను పార్టీ కండువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పని చేయాలని సూచించారని తెలిపారు. ఎవరైనా పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వివరించినట్లు పేర్కొన్నారు. అధికారంలోకి తీసుకువచ్చే వరకు విశ్రమించకూడదని తెలిపారు.